## కొల్లి శారద కూరగాయల మార్కెట్ షాప్‌ల వేలం తాత్కాలికంగా వాయిదా

### -కమిషనర్ పులి శ్రీనివాసులు





పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.10.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన గుంటూరు నగరంలో రాష్ట్ర గవర్నర్ పర్యటన, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు 15వ తేదీ వరకు ఉన్నాయని, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది ఆయా కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్నందున ఈ నెల 12,13,14 తేదీల్లో జరగాల్సిన కొల్లిశారద హోల్ సేల్ కూరగాయల మార్కెట్ షాప్ ల వేలం తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిపారు. త్వరలో వేలం నిర్వహణ తేదీలు తెలియచేస్తామన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# బాపట్లలో గౌడ్ సమాజం సంబరాలు

## సీఎం నిర్ణయంపై పాలాభిషేకం!





పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్ట్11:

బాపట్ల పట్టణంలో ఈరోజు గౌడ్ సమాజం ఉత్సాహంతో మార్మోగింది. రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు 10 శాతం రాయితీ ప్రకటించడంతో ఆనందంలో మునిగిపోయిన గౌడ్ పెద్దలు. రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు 10 శాతం రాయితీ ప్రకటించిన సందర్భంగా బాపట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ "గీత కార్మిక సంక్షేమానికి ఇది చారిత్రాత్మక నిర్ణయం" అంటూ పలువురు గౌడ్ నాయకులు ప్రశంసల వర్షం కురిపించారు. "కార్మికుల చెమట చుక్క విలువ తెలిసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం " అని గర్జించారు. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం సంవత్సరం కాలం పూర్తి చేసుకుని రాష్ట్రాన్ని దేశంలోనే ఆర్థిక అభివృద్ధి దిశగా పరుగులు తీస్తున్న ఈ తరుణంలో గీత కార్మికుల కోసం గౌడ్ ల నుంచి వృత్తిపరమైన అవకాశాన్ని ఇంకా పెంచాలి అని ఒక ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీకి అనాదిగా అండదండలనిస్తూ పునాదిగా నిలబడిన గౌడు సంఘీల కోసం మంచి చేయాలి వారి ఆర్థిక స్థితిగతులు ఇంకా మెరుగుపరిచే విధంగా మొన్నటికీ మొన్న వైన్ షాపుల్లో కూడా ప్రత్యేకంగా మళ్ళీ టెండర్లు పిలిచి అటెండర్లో పాల్గొనే ప్రక్రియ గౌడలకి కలసిన విధానం అలాగే ఇప్పుడు బారుపాలసి తీసుకొచ్చి సుమారుగా 850 పైచిలుకు షాపుల్లో రాష్ట్రం మొత్తం గౌడ సంఘీయులకే ఇవ్వాలి అని మన ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని తెలియజేశారు. సంవత్సరానికి పెట్టిన బార్ లైసెన్స్ అమౌంట్లో 50% డబ్బులకి ఈ లైసెన్స్ ఇచ్చే విధానం నిజంగా మన కార్మిక సంఘాలు గౌడ్లున్న కార్మిక సంఘాలు అలాగే కలుగీత కార్మిక సంఘాలు మన గౌడ్ సామాజిక వర్గం మొత్తం కూడా చాలా గొప్పగా అభివర్ణించాలి ఆనందపడాలి అని ఈ సందర్భంగా తెలియజేశారు. చంద్రబాబు నాయుడు ఎప్పుడు కూడా బీసీ కులాలు మీద నిలబడిన పార్టీ మనం బీసీలు మనకు అండదండలు అందిస్తున్నారు కులవృత్తులని ఆర్థిక స్వలంబన కల్పించే విధంగా మనం ముందుకెళ్లాలి అని పాలసీమ మీటర్లోనే కాకుండా మేనిఫెస్టోలోనే కాకుండా అది అవలంబించిన తీరు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని తెలియజేశారు.

**రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ:-**

రాష్ట్రంలో ఉన్నటువంటి గౌడ సంఘీయులు అందరూ కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని ఈ ప్రభుత్వంలో 334 ఎక్సైజ్ బ్రాందీ షాపులు ఉంటే దాదాపు 340 షాపులు గౌడ కమ్యూనిటీకి ఇచ్చారు. 10% ఇప్పుడు బార్ ఫార్మసీ కూడా రాష్ట్రంలో 850 బార్లు ఉంటే 10% అంటే గౌడ సంఘీయులకి 85 షాపులు రాష్ట్రంలో ఇస్తున్నారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2017లో చెట్టు పన్ను ఎక్సైజ్ పన్ను దాదాపు 200 కోట్లు వసూలు చేస్తూ ఉంటే గౌడ కమ్యూనిటీకి కష్టపడి పని చేస్తున్నారు అని చెట్టు పన్ను రద్దు చేసిన ఘనత చంద్రబాబు నాయుడు దేనని అన్నారు.అదే విధంగా 50 సంవత్సరాల నిండిన కళ్ళు గీత కార్మికులకి పెన్షన్ సౌకర్యం కల్పించి 4000 రూపాయలు ఆయన ఇచ్చారు.దాదాపు రాష్ట్రంలో 80 వేల మందికి ఈ పెన్షన్ సౌకర్యం కూడా జరిగింది. 2016లో చంద్రబాబునాయుడు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆయన దాదాపు 35 కోట్లు సంవత్సరం రెండో సంవత్సరం 75 కోట్లు 105 కోట్ల రూపాయలు ఆయన కేటాయించిన ఘనత ఆయనకే తగ్గుతుంది ఆదరణ పథకం ద్వారా కల్లుగీత కార్మికులకి గౌడ కమ్యూనిటీకి అందరు కూడా ఆడవాళ్ళతో సహా సైకిల్ , సామాగ్రి కొరకు పదివేల రూపాయలు 80 వేల మందికి ఇచ్చిన ఘనత నారా చంద్రబాబునాయుడు దేనని ఆయన యనలేని చేసిన సేవకి ఈరోజు బాపట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి పాలాభిషేకం చేయటం అన్నది చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. మాజీ కల్లుగీత ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ తాత జయప్రకాష్, కర్పూర రామారావు, పరశా రమేష్ గౌడ్, యనమల వెంకటనారాయణ, విచారపు నాగమల్లేశ్వరరావు సహా పలువురు గౌడ్ పెద్దలు పాల్గొన్నారు.

**గౌడ్ సమాజం హర్షం వ్యక్తం చేస్తూ – "మా కష్టానికి గౌరవం ఇచ్చిన ఈ నిర్ణయం%లల% చరిత్రలో నిలుస్తుంది" అని తెలిపారు.**

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, కర్పూరపు రామారావు, పరిశా రమేష్ గౌడ్, మారీదు వెంకటేశ్వరరావు, కందుల బాల కోటేశ్వరరావు, సురగాని శేఖర్, కర్పూరపు వేణు, మురళి, తాతా చినబాబు,కృష్ణ గౌడ్, విచారపు మునేశ్వరరావు, గుడిపల్లి సాంబశివరావు, రవి,శివ బాబు,పాములు,చలమయ్య, కేసాని వీర రాఘవులు, మరియు గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యువతి దేవికపై దాడి చేసిన శ్రీకృష్ణను వెంటనే అరెస్టు చేయాలి

### -రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్

### -న్యాయం జరగకుంటే పోరాటాలు తప్పదు

### -బాధితురాలికి న్యాయం చేయాలంటూ నేడు కలెక్టరేట్ వద్ద ధర్నా



చీరాల, పెన్ పవర్, ఆగస్టు 10 :

మానవత్వాన్ని మరిచి పెత్తందారని అహంకారంతో కారంచేడు గ్రామంలో మూగ చెవిటి రజక యువతి దేవికపై దాడి చేసిన యార్లగడ్డ శ్రీకృష్ణ, అతని భార్యను తక్షణమే అరెస్టు చేసి బాధిత రజకులపై పెట్టిన తప్పుడు కౌంటర్ కేసును ఎత్తివేయాలని రజక వృత్తిదారుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు.బాధితులకు న్యాయం చేయాలని,ఎస్పైపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం పట్టణంలోని స్థానిక ఎన్జీవో కార్యాలయంలో సంబంధిత రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రసంగించిన వారుఒక గ్రామంలో బలహీన వర్గాలకు చెందిన రజకులపై ఎటువంటి విచారణ లేకుండా కేసు నమోదు చేయడం న్యాయ విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు.ఎస్పై కూడా వాస్తవాలు విచారించకుండా దాడి చేసిన వారి పక్షానే మాట్లాడుతూ కేసు నీరుగారిచే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆడవారి విషయంలో జోక్యం చేసుకున్న శ్రీకృష్ణ కుల అహంకారంతో దుర్భాషలాడి, కర్రతో దాడి చేసి, అనంతరం ఇనుపరాడ్ తీసుకొని వచ్చి మహిళను కొట్టాడని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. చెవుడు మూగ యువతిని తలపై ఇనుపరాడ్‌తో బలంగా కొట్టి, పిడికిలితో గుద్దడంతో పాటు తీవ్ర గాయాలు కలిగించాడని, అతని భార్య కూడా దాడికి సహకరించిందని ఆరోపించారు. ఈ దాడిలో దేవిక తలకు 12 కుట్లు వేసినట్లు తెలిపారు.రజక వృత్తిదారుల సంఘం కార్యదర్శి పి.కొండయ్య మాట్లాడుతూ రజకులను చాకలోడు, చాకలి వంటి పదాలతో సంబోధించడం జీవో నెం.38 ప్రకారం నేరమని గుర్తు చేశారు. శ్రీకృష్ణపై ఇన్ని నేరాలు ఉన్నప్పటికీ అతనిని వదిలేసి, అతని ఫిర్యాదు మేరకు రజకులపై కౌంటర్ కేసు నమోదు చేయడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమని వక్తలు తీవ్రంగా ఖండించారు.బాధితురాలని ఇంతవరకు పోలీసులు పరామర్శించకపోవడం, సాక్షులను విచారణ కోసం పిలవడం వంటి అంశాలపై అనుమానాలు వ్యక్తం చేశారు.ఈ ఘటనపై న్యాయం సాధించే వరకు ఐక్యంగా పోరాటం కొనసాగించాలని తీర్మానించారు. పై డిమాండ్ల సాధనకు సోమవారం కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించారు. రౌండ్ టేబుల్ సమావేశానికి రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో చేనేత జనసమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు మాచర్ల మోహన్‌రావు, సీపీఎం నాయకులు ఎం.వసంతరావు, అంబేద్కర్ సొసైటీ నాయకులు కంచర్ల చిట్టిబాబు, రాష్ట్ర బీసీ నాయకులు కాకర్ల యేసు, రజక నాయకులు బ్రహ్మయ్య, రాఘవయ్య, కొండవీటి శీను, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి ఎవరూ భయపడరు

## జగన్ బెదిరింపుల్ని ప్రజలే అసహ్యించుకుంటున్నారు

13::::::16

రెండు జడ్పీటీసీల్లో కూటమిఅభ్యర్థులే గెలుస్తారని వైసీపీకి అర్థమైంది.

అందుకే ఎన్నికలు ఆపాలన్న దురుద్దేశంతో వైసీపీనేతలే తగవులాడుకుంటున్నారు

రౌడీరాజ్యం..దోపిడీ దొంగలు వద్దు.. మంచిపాలనే ముద్దని ప్రజలు అంటున్నారు

మూడోరోజు ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో మాజీమంత్రి ప్రత్తిపాటి

ప్రచారానంతరం ఒంటిమిట్ట కోదండరామయ్యను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి.




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 10:

చిలకలూరిపేట: పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల్లో ప్రజలు ఏకపక్షంగా కూటమిఅభ్యర్థుల్నే గెలిపించడానికి సిద్ధమయ్యారనే నిజం వైసీపీకి అర్థమైందని, దాంతో ఎలాగైనా ఎన్నికలు ఆపాలన్న దురుద్దేశంతో ఆ పార్టీనేతలు వారిలో వారే తగవులాడుకుంటూ, ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజు మంత్రి ఎన్.ఎండీ. ఫరూక్, మాజీమంత్రి.. ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబుతోకలిసి ప్రత్తిపాటి జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ కరపత్రాలు పంచుతూ.. కూటమిప్రభుత్వ ఏడాది సుపరిపాలనను ప్రజలకు తెలియచేస్తూ నేతలు కూటమిఅభ్యర్థి అద్దలూరి ముద్దుకృష్ణారెడ్డి తరుపున ఉధృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు

**చంద్రబాబు నాయకత్వాన్ని కాపాడుకోవాలన్నదే ప్రజల ఆలోచన**

తమకు మంచిచేస్తున్న కూటమిప్రభుత్వం పక్షానే నిలవాలని ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చేశారన్న ప్రత్తిపాటి, అరాచకాలు, రౌడీయిజం. దోపిడీలు చేసే పార్టీలు మాకు వద్దని ఖరాకండిగా తేల్చిచెబుతున్నారన్నారు.మంత్రి ఫరూక్.. తాను చేపట్టిన ఇంటింటి ప్రచారంలో చంద్రబాబు నాయకత్వాన్ని ఎలా కాపాడుకోవాలనే ఆలోచనలోనే ప్రజలు ఉన్నట్టు స్పష్టంగా అర్థమైందని ప్రత్తిపాటి చెప్పారు.

**జగన్ బెదిరింపు ధోరణిని ప్రజలే తప్పుపడుతున్నారు**

జగన్ మాజీ ముఖ్యమంత్రిలా ఆలోచించడం లేదన్న ప్రత్తిపాటి.. తాము అధికారంలోకి వస్తే దౌర్జన్యాలు చేస్తాం.. అంతుచూస్తామని బెదిరించడం దేనికి సంకేతమో ఆయనే ఆలోచించుకోవాలని ప్రత్తిపాటి సూచిచాంరు. జగన్ బెదిరింపు ధోరణిని ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తామని.. మా బుక్ ఎలా ఉంటుందో చూపిస్తామంటూ సమర్థవంతంగా పనిచేసే అధికారయంత్రాంగాన్ని జగన్ భయపెట్టాలని చూస్తున్నాడన్నారు. జగన్ బెదిరింపులకు ఎవరూ భయపడేదిలేదన్న ప్రత్తిపాటి.. గతంలో ఒక్కఛాన్స్ అని నమ్మినందుకు తామెంత నష్టపోయారో ప్రజలకు బాగా అర్థమైందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. చివరి రోజు ప్రచారం పూర్తయ్యాక మాజీమంత్రి ప్రత్తిపాటి టీడీపీ శ్రేణులతో కలిసి ఒంటిమిట్టలోని ప్రముఖ కోదండరామాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ప్రత్తిపాటిని ఆలయ మర్యాదలతో స్వాగతించి, కోదండరామ స్వామి దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలు అందించారు.




# ఎమ్మెల్యే యార్లగడ్డ చొరవతో వాగు పుడికతీత పనులు ప్రారంభం





**గన్నవరం : పెన్ పవర్, ఆగస్ట్ 10:**

గత కొన్ని దశాబ్దాలుగా రైతులను ఇబ్బంది పెడుతున్న సమస్య గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో రోజుల్లోనే పరిష్కారమయ్యింది. గన్నవరం మండలం, ముస్తాబాద గ్రామ శివారు ప్రాంతంలోని బుడమేరు డ్రైన్, అక్కిలేరు వాగు వద్ద గత 30 సంవత్సరాలుగా పూడిక తీయకపోవటంతో బుడమేరు వాగు ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. భారీ వర్షాలు కురిసినప్పుడు వరదనీటితో పొలాలు ముంపుకు గురై రైతులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముస్తాబాద గ్రామ టిడిపి నాయకులు, స్థానిక రైతులు, నీటి సంఘాల అధ్యక్షులు ఈ సమస్యను ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు తెలియజేయగా, వెంటనే స్పందించి రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నిమ్మల రామానాయుడుతో చర్చించి సమస్య పరిష్కరానికి కృషి చేశారు. ఈమెరకు ఆదివారం ఉదయం అక్కిలేరు వాగు వద్ద పూడికతీత పనులు ప్రారంభించారు. సమస్య తెలిపిన వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టిన శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కు ముస్తాబాద గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు. గన్నవరం ఏఎంసి డైరెక్టర్ పాలడుగు మల్లికార్జున రావు, ముస్తాబాద గ్రామ టిడిపి అధ్యక్షులు కడియాల రాజశేఖర్, నీటి సంఘాల అధ్యక్షులు కొమ్మినేని చంద్రశేఖర్ స్థానిక రైతులు పూడికతీత పనులను పర్యవేక్షించారు.

## ఘనంగా అద్దంకమ్మ తల్లి వార్షికోత్సవం







**పెన్ పవర్, ఆగస్టు 10, సంతమాగులూరు**

మండలంలోని వెల్లలచెరువు గ్రామంలో ఉన్న అద్దంకమ్మ తల్లి దేవాలయం మూడవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా భక్తులు దేవాలయంలో భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా సుమారుగా 4000 మంది కి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్లలచెరువు గ్రామంలోని ప్రజలతో పాటు సమీప గ్రామాలైన అడవిపాలెం, కామేపల్లి గంటావారిపాలెం గ్రామాల్లోని ప్రజలు దేవాలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చింతా రామారావు, మాజీ సర్పంచ్ వెల్లలచెరువు ఎలమందచారి, సొసైటీ మాజీ అధ్యక్షులు చింతా వెంకటరాయుడు, ఉపాధ్యక్షులు యర్రంరెడ్డి శ్రీనివాసరెడ్డి, చింతా కోటేశ్వరరావు ( భూషయ్య)మన్నెం వెంకటరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుట, సామాజిక స్పృహ కలిగించుట యూటీఎఫ్ ముఖ్య లక్ష్యం



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 10**

ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించుట మరియు సమాజంలో సామాజిక స్పృహ కలిగించుట యుటిఎఫ్ ముఖ్య లక్ష్యం అని బాపట్ల జిల్లా యుటిఎఫ్ కోశాధికారి ఎం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం యుటిఎఫ్ 52వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి కర్లపాలెం యుటిఎఫ్ అధ్యక్షులు బివి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా వెంకటేశ్వర రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా పనిచేస్తున్న అతి పెద్ద ఉపాధ్యాయ యూనియన్ యుటిఎఫ్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ ప్రతినిధులు బి .భాను ప్రకాష్, డి. శ్రీనివాసరెడ్డి, పి .బాబుజి రెడ్డి, సతీష్, డి. యేసు రాజు, ఏ .శ్రీనివాస్ రెడ్డి, బి .రాజేష్. విశ్రాంతి ఉపాధ్యాయులు సిహెచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. యుటిఎఫ్ జెండాను ఎగరవేస్తున్న యుటిఎఫ్ నాయకులు.

## ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించిన డాక్టర్ పువ్వాడ సూర్యనారాయణ

### 400 మందికి ఉచిత వైద్య పరీక్షలు డాక్టర్ నల్లమోతు ప్రవీణ్

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 10**

గ్రామంలో శ్రీ గంగాపార్వతి సమేత మూలస్థానేశ్వర స్వామి కల్యాణ మండపంలో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ వైద్య శిభిరాన్ని నరసరావుపేటకు చెందిన సీనియర్ వైద్యుడు డాక్టర్ పువ్వాడ సూర్యనారాయణ ప్రారంభించారు. నాదెండ్లకు చెందిన నెఫ్రాలజిస్ట్ డాక్టర్ నల్లమోతు ప్రవీణ్, ఆయన సతీమణి, న్యూరాలజిస్ట్ డాక్టర్ మెడబలిమి సౌమ్య సుమారు 400 మంది రోగులను పరీక్షించారు. వారికి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో నాదెండ్ల సొసైటీ అధ్యక్షుడు నల్లమోతు హరిబాబు, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ నెల్లూరి సదాశివరావు, టీడీపీ నేతలు వేములపల్లి భుజంగరావు, వేములపల్లి వెంకటేశ్వరరావు, రామచంద్రరావు పాల్గొన్నారు.



# అన్నదాతల అభ్యున్నతికి కృషి చేయాలి

### పలు సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీల నియామకం

### చైర్మన్ డైరెక్టర్లకు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 10:

రైతాంగానికి సహకార సంఘాలు వెన్నుదన్నుగా నిలవాలని,అన్నదాతల అభ్యున్నతే లక్ష్యంగా త్రిసభ్య కమిటీలు పనిచేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. పర్చూరు నియోజకవర్గంలో పలు సహకార సంఘాలకు చైర్మన్ తో పాటు మరో ఇద్దరు డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతం కోసం నూతన త్రిసభ్య కమిటీలు పని చేయాలన్నారు. రైతులకు సేవలను విస్తృతం చేయాలని రైతాంగానికి అనునిత్యం అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు. నూతనంగా నియామకమైన చైర్మన్ డైరెక్టర్లకు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు తెలిపారు.



**కమిటీలు ఇలా..:** కొలలపూడి పిఏసిఎస్ చైర్మన్ గా తాటి నాగార్జున, డైరెక్టర్లుగా ఎడవల్లి ఆదినారాయణ, మెట్టల నాగేశ్వరరావు. వలపర్ల పిఏసిఎస్ చైర్మన్ గా కంభంపాటి హనుమంతరావు డైరెక్టర్లుగా తన్నీరు అంకమ్మ, నతాన్ని మునీబాబు. చింతగుంపల పీఏసిఎస్ చైర్మన్ గా బత్తుల శ్రీనివాసరావు, డైరెక్టర్లుగా సందు శ్రీనివాసరావు, యాదల నాగేశ్వరరావు. నీలాయపాలెం పిఏసిఎస్ చైర్మన్ గా తుమాటి రంగనాయకులు, డైరెక్టర్లుగా ఆసోది కోమలి, గడ్డం సుబ్బారావు. కారంచేడు పిఏసిఎస్ చైర్మన్ గా పోతిని నాగేశ్వరరావు , మైలా బ్రహ్మయ్య, రామవరపు వెంకటేశ్వర్లు. కుంకలమర్రు పిఏసిఎస్ చైర్మన్ గా ఇండ్లమూడి బంగారు బాబు, కొత్త రెడ్డి వీరయ్య, కడియం రాంబాబు. కొడవలి వారి పాలెం పిఏసిఎస్ చైర్మన్ గా కోసరాజు సునీల్, కొడవలి శ్రీనివాసరావు, నెల్లూరు శ్రీనివాసరావు. అడుసు మల్లి పిఏసిఎస్ చైర్మన్ గా పోపూరి శ్రీనివాసరావు, అన్నవరపు శ్రీనివాసరావు , మూకిరి వెంకట సుబ్బయ్య.

## ఘనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ జన్మదిన వేడుకలు





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.10**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని గుంటూరు ఎస్సీ మోర్చా కార్యాలయంలో కేక్ కట్ చేసి జ్యూస్ ప్యాకెట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ ధారా అంబేద్కర్ అధ్యక్షత వహించారు. జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా గుంటూరు జిల్లా బిజెపి అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు హాజరైనారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సారథ్యం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న యాత్ర కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని క్షేత్రస్థాయిలో కార్యకర్తలు బలపడు తున్నారని వారు మరిన్ని జన్మదినాలు ఆ భగవంతుని ఆశీస్సులతో జరుపుకోవాలని అన్నారు. జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ దారా అంబేద్కర్ మాట్లాడుతూ మాధవ్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ లో సొంతగా జెండా ఎగర వేస్తుందని మోడీ వికసిత భారత్ 2047 లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. అనంతరం పేదలకు నిత్యవసర సరుకులు అయిన బియ్యం, కూరగాయలు తిరుపతిరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం నాలుగో మండలం అధ్యక్షులు ఒక్కలగడ్డ తిరుమలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, దళిత యువసేన రాష్ట్ర అధ్యక్షులు రాయపూడి ప్రసాద్, ఎస్సీ మోర్చా నాయకులు లేమల్ల ప్రవీణ్, ఆశా వర్కర్ల సంఘ నాయకురాలు రమణ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# నగర పాలక సంస్థ, ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ప్రచారం

### కమిషనర్ పులి శ్రీనివాసులు

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్, 10.**

గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం (ఈనెల 11వ తేదీ) మధ్యాహ్నం 3 గంటలకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వరకు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, జిఎంసి ఉద్యోగులు, సచివాలయ కార్యదర్శులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో మెగా ర్యాలీ జరుగుతుందని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ



ఆదేశాల మేరకు, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆజాదీ అమృతోత్సవాల్లో భాగంగా ఈ నెల 15 వరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు రంగోలి, వ్యాస రచన, వక్తృత్వం, పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా సోమవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నామని, నగర ప్రజలు కూడా ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## సీనియర్ నాయకుడు సయ్యద్ షరీఫ్ భారీ ఊరేగింపుతో టిడిపిలోకి చేరారు





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.10.**

1వ డివిజన్ సీనియర్ నాయకులు సయ్యద్ షరీఫ్ కాంగ్రెస్ పార్టీలో వైసీపీ పార్టీలో ఎనలేని సేవలు చేసి ఆ పార్టీలు గుర్తించకపోవడంతో తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నశీర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది వివిధ డివిజన్ నాయకులు మహిళ కార్యకర్తలు భారీగా ఊరేగింపు తో ఎమ్మెల్యే నసీర్ పార్టీ ఆఫీసుకు చేరారు.

## తెనాలి రైల్వే స్టేషన్ పరిశీలనలో పెమ్మసాని



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.10**

అమృత్ భారత్ స్టేషన్ పనుల పరిశీలన కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న అమృత్ భారత్ స్టేషన్ పనులను గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమసాని చంద్రశేఖర్ ఆదివారం పరిశీలించారు. తెనాలి నియోజకవర్గ పర్యటనలో భాగంగా తెనాలి రైల్వే స్టేషన్ లో జరుగుతున్న ఈ పనులపై ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, రైల్వే అధికారులతో కలిసి ఆయన పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా, స్టేషన్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి, అధికారుల నుండి ప్రగతి నివేదికలు తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన రైలు ప్రయాణ అనుభవం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా ఈ పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలను పరిరక్షించాలన్నదే తన ధ్యేయమని స్పష్టంచేశారు. ప్రయాణికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక వసతులతో కూడిన స్టేషన్‌గా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని పెమ్మసాని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ , రైల్వే ఉన్నతాధికారులు, మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ కావలి డివిజన్ అధ్యక్షుడిగా

# తహసిల్దార్ ఏకగ్రీవంగా ఎన్నిక





**కావలి పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 10**

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కావలి డివిజన్ యూనిట్ ఎన్నికలు ఆదివారం పట్టణంలోని తహశీల్దారు కార్యాలయం ఆవరణంలో జరిగాయి.ఈ ఎన్నికల్లో కావలి తహశీల్దారు పి. శ్రావణ్ కుమార్ అధ్యక్షుడిగా, డిప్యూటీ తహశీల్దారు వి.వి. మురళీధర్ రాజు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేట్ ప్రెసిడెంట్ గా తహసీల్దార్, దగదర్తి పి.కృష్ణ , వైస్ ప్రెసిడెంట్ గా కలిగిరి ఎమ్మార్వై బి.లీలా సుజీ, వైస్ ప్రెసిడెంట్ గా అల్లూరు ఎమ్మార్వై ఎస్. ప్రభుదీప్, వైస్ ప్రెసిడెంట్ గా విడవలూరు ఎమ్మార్వై ఎండి.అబ్దుల్ సలాం, జాయింట్ సెక్రటరీ గా ఆర్డీఓ కార్యాలయం ఓ ఎస్ కె.కనకాద్రి, జాయింట్ సెక్రెటరీ గా కావలి తహశీల్దారు కార్యాలయం సీనియర్ సహాయకులు ఏ వి వి.ప్రసాద రావు, జాయింట్ సెక్రటరీ గా దుత్తలూరు సీనియర్ సహాయకులు ఎస్ డి గులాం, కోశాధికారిగా బోగోలు డిప్యూటీ తహశీల్దారు కె.భరత్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా కావలి తహసిల్దార్ ఆఫీస్ ఎం.రాజేంద్ర ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా, జలదంకి తహసీల్దార్ కార్యాలయం బి.స్వప్న , ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కలిగిరి తహశీల్దారు కార్యాలయం జె మోనాలినీ థెరిస్సా, డిస్ట్రిక్ట్ కౌన్సిలర్ గా, వింజమూరు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ పి.ఇమ్రాన్ ఖాన్, డిస్ట్రిక్ట్ కౌన్సిలర్ గా, ఆత్మకూరు ఆర్డీఓ ఆఫీస్ జూనియర్ సహాయకులు ఏం.యానాది తిరుపతయ్య , ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు పి. హేమంత్ కుమార్, కే. శ్రీనివాసులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించగా, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా నాయకులు యు. లక్ష్మి, పి. నరసారెడ్డి పర్యవేక్షణలో ఈ ఎన్నికలు జరిగాయి. కొత్తగా ఎన్నికైన కార్యవర్గాన్ని జిల్లా నాయకులు అభినందించారు.

## పేకాట ఆడుతున్న ఆరుగురు అరెస్ట్

**27 వేల 240 రూపాయల స్వాధీనం**



**బెస్తవారిపేట,పెన్ పవర్ ఆగస్టు 10**

మండలంలోని మోక్షగుండం గ్రామపంచాయతీ పరిధిలోని పెంచికలపాడు పొలాల్లో పేకాట ఆడుతున్న ఆరుగురిని ఆదివారం అరెస్టు చేసినట్లు బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. వారి వద్ద నుండి 27 వేల 240 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. బేస్తవారిపేట మండలంలోని గ్రామాలలో ఎక్కడైనా పేకాట, కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులకు సమాచారం తెలిస్తే తమకు తెలియజేయాలని ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. అలా సమాచారం తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. అరెస్టు చేసినా ఆరుగురిని సోమవారం గిద్దలూరు కోట్లు హాజరు పరిచయం ఉన్నట్లు రవీంద్రారెడ్డి తెలిపారు.

## వివాహానికి హాజరైన మాజీమంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి



**లింగసముద్రం పెన్ పవర్, ఆగస్టు 10**

మండలంలోని మాలకొండరాయనిపాలెం గ్రామంలో డబ్బుకొట్టు రసూల్ - రత్తమ్మ జేష్ట పుత్రుడు కాలేష్ వివాహ మహోత్సవ కార్యక్రమానికి ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వరుడు కాలేష్ ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి వెంట వరికూటి కృష్ణారెడ్డి, బత్తిన మధుసూదన్ రావు, మద్దెల రవిబాబు, మేకనబోయిన శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## పబ్లిక్ గ్రీవిన్స్ సమావేశానికి మండల ప్రజలు విచ్చేయాలి.. అక్షింతల కృష్ణా యాదవ్.



**శ్రీకాళహస్తి - పెన్ పవర్, ఆగస్టు 10**

శ్రీ కాళహస్తి నియోజకవర్గ స్థాయి ప్రజా గ్రీవిన్స్ పరిష్కార సమావేశాన్ని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు జిల్లా కలక్టర్ డా.ఎన్ వెంకటేశ్వర్లు సోమవారం నాడు పట్టణంలోని శ్రీ కాళహస్తి పంచాయతి రాజ్ అతిథి గృహంలో నిర్వహించబడుతుందని శ్రీ కాళహస్తి మండల అధ్యక్షుడు అక్షింతల కృష్ణా యాదవ్ ఆదివారం ఓప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో అన్నదాత సూఖీభవ పథకం ప్రారంభ కార్యక్రమాన్ని శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు తమ సమస్యలను కలక్టర్,ఎమ్మెల్యే దృష్టికి తీసుకోని వెళ్లడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే స్పందించి కలక్టర్ తో మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవిన్ సెల్ కార్యక్రమాన్ని శ్రీ కాళహస్తిలో నిర్వహించాలని కోరారు. అందులో భాగంగా సోమవారం నాడు పబ్లిక్ గ్రీవిన్ సెల్ కార్యక్రమం ఏర్పాటు చేశారని అక్షింతల కృష్ణ యాదవ్ తెలిపారు. గత వైకాపా పాలనలో మండలంలోని రైతులకు తెలియకుండా పెద్దఎత్తున భుములు వారి పేరు నుంచి ఇతరుల పేరుతో ఆన్లైన్ లో మారిపోవడం జరిగింది. కావున శ్రీ కాళహస్తి మండల ప్రజలు, రైతులు విచ్చేసి తమతమ సమస్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవిన్స్ సెల్ కార్యక్రమానికి విచ్చేసి సద్వినియోగం చేసుకొవాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే ప్రజలు ప్రభుత్వ పథకాలు అందకుండా ఉన్నా మరేదైనా సమస్యలపై వారి ఫిర్యాదులు స్వయంగా అధికారులు స్వీకరించి సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసుకోని పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని మండల అధ్యక్షుడు అక్షింతల కృష్ణా యాదవ్ తెలిపారు.

## నారకొండ నారాయణస్వామిని దర్శించుకున్న కోవిలంపాడు ఎంపిటిసి సరస్వతి వెంకటేశ్వర్లు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 10**

మండలంలోని రెడ్డి గారి కొత్తపల్లి సమీపంలోని నారకొండలో వెలసిన పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి పూజా కార్యక్రమంలో ఆదివారం కోవిలంపాడు ఎంపీటీసీ గోను సరస్వతి వెంకటేశ్వర్లు, బోయళ్ల రాజేంద్రరెడ్డి, అమడసాని చెన్నారెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ పూజారి రోశిరెడ్డి(శాంతానంద స్వామి) గోత్రనామాలతో ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు ప్రమాద శాత్తువతో ఇద్దరు మృతి





**కావలి పెన్ పవర్ ఆగస్టు 10**

కావలి రూరల్ మండలం మత్స్యకారుల గ్రామాలైన తుమ్మలపెంటలో ఆదివారం విషాదకరమైన సంఘటన చోటు చేసుకుంది. మత్స్యకారులు సముద్రంలో చేపల పట్టేందుకు వల వేసి ఉన్నారు. అనంతరం మరల తిరిగి ఆ వల దగ్గరకు వెళుతున్న సమయంలో అక్కడ ఏమి జరిగిందో.. ఏమో తెలియదు... కానీ ప్రమాదశాత్తువ అక్కడ మునిగిపోవడం జరిగింది. ఇంతలోనే అక్కడ పర్యవేక్షిస్తున్న మెరైన్ పోలీసులు ప్రమాదాన్ని పసిగట్టిన వెంటనే వారు ఒక తెప్ప లాంటి బోటు మీద సమయస్ఫూర్తితో ప్రమాదాన్ని గ్రహించి వేగంతో వెళ్లి ఆ అక్కడ ప్రమాదాన్ని గ్రహించి, మునిగి పోతున్న శవాలను ఆ బోటు మీద వేసుకొని రావడం జరిగింది. లేకపోతే ఆ మృతదేహాలు కూడా లభ్యమయ్యే వి కాదని, మేరైన్ పోలీస్ సమయస్ఫూర్తి వలన మృతదేహాలు దొరికినవి లేకపోతే మృతదేహాలు రెండు రోజులు తర్వాత అవి సముద్రపు ఎక్కడో అంచులో కొట్టుకోవచ్చని మత్స్యకారులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఆ ప్రాంతపు పల్లె కారులు మెరైన్ పోలీసుల్ని అభినందించారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 10**

ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కావలి పట్టణానికి చెందిన గుత్తి జనార్దన్- సునంద దంపతుల కుమారుడు ఈశ్వర్ రిషి వివాహం పట్టణంలోని ఎంజిఆర్ కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. జలదంకి మండలం అన్నవరం కు చెందిన ముచ్చాల మనోహర్ రెడ్డి- విజయలక్ష్మి దంపతుల కుమార్తె ఆదీష వివాహం కావలి పట్టణంలోని కృష్ణం రాజేశ్వరమ్మ టౌన్ హాల్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి పట్టణానికి చెందిన సొంగా కుమార్ - మమత దంపతుల కుమారుడు శరత్ వివాహ వరలక్ష్మి వ్రత కార్యక్రమం బాపూజీ నగర్ లోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి పట్టణానికి చెందిన లాకా శ్రీనివాసులు- శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె ఖ్యాతిశ్రీ ఓణీ ల కార్యక్రమం మరియు వారి కుమారుడు వెంకట్ ధన్మయ్ కుమార్ పంచె కట్టు కార్యక్రమం దొడ్ల మనోహర్ రెడ్డి కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కావలి పట్టణం 19వ వార్డుకు చెందిన టీడీపీ కుటుంబ సభ్యుడు షేక్ గౌస్ బాషా ఆదివారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే 19వ వార్డులోని వారి నివాసానికి చేరుకుని గౌస్ బాషా పార్థివ దేహాన్ని దర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాధవన్ పుట్టినరోజు వేడుకలు



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు10**

ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడు మాధవ్ పుట్టినరోజు వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టేరు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శాసనాల సరోజిని, కృష్ణారావు, జనరల్ సెక్రెటరీ సతీష్ రామకృష్ణ, ప్రవీణ్ దాస్ ,సుబ్బారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒలేటి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన కాటంరెడ్డి



**కావలి : పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 10**

సీనియర్ పాత్రికేయులు ఒలేటి నాగేశ్వరావు మృతి పాత్రికేయ రంగానికి వ్యక్తిగతంగా నాకు తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు .ఆయన ఆదివారం పట్టణంలోని నాగేశ్వరరావు నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన మృతి పట్ల తమ సంతాపాన్ని తెలియజేశారు. అలానే ఆయన ఒక పాత్రికేయులు గా రాణిస్తూ ఆర్యవైశ్యులకు అండగా ఉంటు వారి సమస్యల పట్ల స్పందిస్తూ సామాజికంగా,సమాజ సేవలో తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. ఆయన ఆశయాలను కావలిలో జర్నలిస్టులు కొనసాగించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. నాకు అనారోగ్య సమస్యతో ఆరోజు రాలేకపోయానని భగవంతుడు వారి కుటుంబానికి అండగా ఉండాలని ఆకాంక్షించిచారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కృష్ణంరాజు,గోసల గోపాల్ రెడ్డి, పద్మనాభ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనకనమిట్లలో ఘనంగా మాధవ్ పుట్టినరోజు వేడుకలు

**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 10**

మండల కేంద్రమైన కొనకనమిట్ల గ్రామంలో ఆదివారం నాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల బిజెపి నాయకులు మాధవ్ పుట్టినరోజు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. అలాగే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మాధవ్ బర్తడే కేక్ ను బిజెపి నాయకులు కట్ చేసి, అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మన్నం సురేష్, కల్లం సుబ్బారెడ్డి, ఎస్ చంద్రశేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులకు ప్రభుత్వ హామీలు
# అమలు చేయాలి
### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు

**దొనకొండ ఆగస్టు 10 పెన్ పవర్**

కూటమి ప్రభుత్వం కార్మిక, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు అన్నారు. ఈరోజు దొనకొండ యుటిఎఫ్ ఆఫీసు లో జరిగిన సిఐటియు దొనకొండ మండల 3వ మహాసభకి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ పంచాయితీ , స్వచ్ఛ భారత్ , అంగన్ వాడీ , ఆశా , మధ్యాహ్న భోజనం కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే వేతనాలు పెంచుతామని హామీ ఇవ్వడంతో భారీ మెజారిటీతో గెలిపించారని, అధికారం లోకి వచ్చి సంవత్సరం దాటినా ఇంత వరకు ఏ ఒక్క కార్మికులకు, ఉద్యోగులకు , స్కీం వర్కర్స్ కి వేతనాలు పెంచలేదని తెలిపారు. బిల్డింగ్ నిర్మాణ కార్మికులకు గతంలో ఉన్న సంక్షేమ బోర్డుని వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని ఎన్నికల హామీలలో బోర్డు పునర్ధన చేస్తామని ప్రమాదం చనిపోతే 5 లక్షలు ఇన్సురేన్స్ , ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు చేయడం ద్వారా హక్కులు సాధించుకోవడం జరుగుతుందని అన్నారు. దొనకొండ సిఐటియు మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య , సివిల్ సప్లై ముఠా అధ్యక్షులు గుడిమెట్ల ఆదాం అధ్యక్షత వహించి మాట్లాడుతూ మండలంలో కార్మిక, ఉద్యోగుల సమస్యలపై సిఐటియు నిరంతరం పోరాడుతుందని మండల ప్రజానీకం అందరూ మద్దత్తు ఇవ్వాలని కోరారు. కార్మికోద్యమం లో పోరాటాలు చేసి మరణించిన కార్మిక నాయకులకు కుందుర్తి చిన్న నరశింహులు సంతాపం తెలపగా నాయకులు , హజరైన కార్మికులు నివాళులు అర్పించారు. దొనకొండ మండల నూతన కమిటీ ఎన్నిక సిఐటియు మండల కన్వీనర్ గా చిరుపల్లి అంజయ్య తో పాటు 13 మందిని కమిటీ సభ్యులు గా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా గుడిమెట్ల అదాం, బందెల బాల కోటయ్య , కొండా ఏసుదాసు, పులుకూరి లూకయ్య, ఆకుమాల కాశిం ఫీరా, జి.వెంకట స్వామి , రామ దుర్గం నరశింహారావు, ఎర్రగుంట్ల కోటేశ్వరరావు, యన్నం బాలరాజు , లలిత కుమారి , కుందుర్తి కర్నా, వినోధిని , శ్రీను వాసరరావు , ఇరిగన భోయిన చిన్న పాపారాయుడు లను జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు సమక్షంలో కార్మికులు ఎన్నుకోవడం జరిగింది.

## పొదిలిలో ఘనంగా మాధవ్ పుట్టినరోజు వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 10**

పొదిలిలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక విశ్వనాథపురం లోని బెల్లంకొండ నగర్ లో గల మండల బిజెపి కార్యాలయంలో ఆదివారం నాడు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ పుట్టినరోజు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మాధవ్ బర్త్ డే కేకును బిజెపి నాయకులు కట్ చేసి, అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష, బిజెపి మైనారిటీ నాయకులు షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 10**

పామూరు గ్రామం నకు చెందిన శ్రీ అయ్యప్ప దేవస్థానం అధ్యక్షులు శ్రీ బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి రాజా కుమార్తె దివ్య వివాహం సందర్భంగా ఆదివారం సి ఎస్ పురం మండల టిడిపి నాయకులు బొబ్బూరి రమేష్, యన్ సి మాలకొండయ్య, మన్నేపల్లి కార్తీక్ నాయుడు, పోకల మాలాద్రి, రేనాటి వెంకటేశ్వర్లు, జర్నలిస్ట్ లు సంగిశెట్టి పీరయ్య, టి. బాబురావు, జమకాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని వధువును ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.





## ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో
# యూ.ఏ.వి. యాంటెన్నా డిజైన్, వైర్‌లెస్ కమ్యూనికేషన్స్ పై సదస్సు








**కందుకూరు, పెన్ పవర్ ఆగస్టు 10**

ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ (స్వయంప్రతిపత్తి) లోని ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో "యూ.ఏ.వి. (మనరహిత వైమానిక వాహనం) యాంటెన్నా డిజైన్ అండ్ వైర్‌లెస్ కమ్యూనికేషన్స్ పై ప్రత్యేక సదస్సు శనివారం ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహించారు. ధనేకుల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, గంగూరు కి చెందిన అకడెమిషియన్ పరిశోధకులు డా. సురేంద్ర లోయ ప్రధాన అతిథిగా పాల్గొని యూ.ఏ.వి. యాంటెన్నాల రూపకల్పన, వైర్‌లెస్ కమ్యూనికేషన్ సాంకేతికతలపై సవివరంగా వివరించారు. ఈ ఉపన్యాసం విద్యార్థుల నుంచి విశేష ప్రశంసలు అందుకుంది. ప్రసంగం పట్ల ప్రకాశం విద్యార్థులు చూపిన అంకితభావం, శ్రద్ధపై డా. సురేంద్ర ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా కాలేజ్ కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగాలు రాబోయే ఒకటి లేదా రెండు సంవత్సరాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) విభాగాన్ని మించిపోతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇందుకు కారణాలుగా ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో వేగంగా పెరుగుతున్న పరిశ్రమ అవసరాలు, రాబోయే గ్రీన్ ఎనర్జీ విప్లవం, ఎంబెడ్డెడ్ సిస్టమ్స్, ఐఓటీ, డ్రోన్ల వంటి ఆవిష్కరణలకు ఉన్న విస్తృత అవకాశాలను పేర్కొన్నారు. అలాగే, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఉన్నత స్థాయి లెక్చర్ అందించినందుకు డా. సురేంద్ర కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సురేంద్రను సన్మానించారు. ప్రిన్సిపాల్ డా. రవి కుమార్ మాట్లాడుతూ, తమ కాలేజీ విద్యార్థుల అభ్యాసం కోసం నిరంతరం ఆధునిక సాంకేతిక వనరులు, ల్యాబొరేటరీలు, మరియు ఉన్నత ప్రమాణాల విద్యా పద్ధతులను ప్రవేశపెడుతున్నామని గర్వంగా తెలిపారు. ఇది విద్యార్థులు గ్లోబల్ స్టాండర్డ్స్‌లో పోటీ పడే సామర్థ్యాన్ని పెంచుతోందని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. గద్దె సురేష్ మాట్లాడుతూ, తమ కాలేజీ పరిశ్రమలతో కుదుర్చుకున్న అనుబంధాలు, ఇండస్ట్రీ-ఓరియెంటెడ్ ప్రాజెక్టులు, మరియు ప్రాక్టికల్ లెర్నింగ్ విధానాలు విద్యార్థులను తక్షణమే ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేస్తున్నాయని చెప్పారు.

కార్యక్రమం అనంతరం విద్యార్థులు ఈ కార్యక్రమంపై కాలేజీ అందిస్తున్న అవకాశాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగ ప్రొఫెసర్లు డా. హనుమంత రావు, రామ కోటేశ్వరరావు, శ్రీకాంత్, మాధవ రావు, మస్తాన్‌వలి, శ్రీహరి, రవి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# తిమ్మారెడ్డి పల్లెలో నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే అన్న రాంబాబు

**తిమ్మారెడ్డి పల్లెలో రంగ రంగ వైభవంగా జరిగిన అల్లినగరం**
**ఎంపిటిసి సభ్యులు జాజం వెంకటరమణ ఏకైక కుమారుని వివాహ మహోత్సవ వేడుకలు.**
**నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబుతో పాటు కొమరోలు మండల వైసీపీ నేతలు కార్యకర్తలు**



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 10**

కొమరోలు మండలం అల్లినగరం పంచాయతీలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన అల్లినగరం ఎంపిటిసి సభ్యులు జాజం వెంకటరమణ ఏకై కుమారుడు జాజం వెంకట నాగేశ్వరరావు వివాహ మహోత్సవానికి గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు తో పాటు పలువురు కొమరోలు మండల వైసీపీ నేతలు కార్యకర్తలు హాజరై నూతన వధూవరులైన జాజం వెంకట నాగేశ్వరరావు ,వెంకట పావని లను ఆశీర్వదించారు. . అల్లినగరం ఎంపిటిసి సభ్యులు జాజం వెంకటరమణ ఏకైక కుమారుడు వెంకట నాగేశ్వరరావు వివాహ మహోత్సవం ఆదివారం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో వేద పండితుల మంత్రోచ్చారణలు ,పెద్దల అక్షింతలు ఆశీర్వాదాలతో రంగ రంగ వైభవంగా జరిగింది .వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ జాజం వెంకటరమణ గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబుతో పాటు మండల వైసీపీ నేతలకు వివాహ పత్రికలు అందజేసి ఆహ్వానించారు. ఆయన ఆహ్వానం మేరకు ఆదివారం మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు, కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, కొమరోలు మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ళ వెంగయ్య చౌదరి, కొమరోలు మండల వైసీపీ కన్వీనర్ మేరీగా రవికుమార్, పలువురు ఎంపీటీసీలు , సర్పంచులు, వైసిపి నేతలు కార్యకర్తలతో కలిసి వివాహ మహోత్సవానికి హాజరయ్యారు .ఆ సందర్భంగా ఎంపిటిసి సభ్యులు వెంకటరమణ ఆయన బంధుమిత్రులు గ్రామస్తులు అన్నా రాంబాబు తోపాటు నేతలకు ఘన స్వాగతం పలికారు. కళ్యాణ వేడుకలను తిలకించిన అన్న రాంబాబు తదితర నేతలు నూతన వధూవరులైన వెంకట నాగేశ్వరరావు, వెంకట పావనీ లను అక్షింతలు వేసి నిండు నూరేళ్లు చల్లగా, పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. అనంతరం వెంకట రమణ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. వివాహ మహోత్సవ కార్యక్రమంలో కొమరోలు జడ్పిటిసి సభ్యులు వెంకట్ నాయుడు, మండల వైసీపీ సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరి, కొమరోలు మండల వైసీపీ కన్వీనర్ మేరీగా రవి కుమార్, కొమరోలు మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, కొమరోలు, చింతలపల్లి ఎంపీటీసీలు ఎస్ఎం సుభాని,ఎన్ తిరుపతి రాజు, సారే సుజాత, కొమరోలు, అల్లినగరం, ముక్తాపురం ,రాజుపాలెం , దద్ద వాడ, తాటిచెర్ల ,నల్లగుంట్ల, పుల్లారెడ్డి పల్లె,,చింతలపల్లె తదితర గ్రామపంచాయతీల సర్పంచులు దండు శశికళ ,బంగారు రత్నాలు, వెంకటరమ ణారెడ్డి, షేక్ హాటేల్ పీరా, రమణమ్మ ,రంగమ్మ, ప్రదీప్, నారాయణరెడ్డి ,సారే రమణమ్మ, వైసీపీ నేతలు బంగారు విశ్వరూపం , రాజేష్, రమణ , బొమ్మిని వెంకటేశ్వర్లు, సారే జనార్దన్ నాయుడు, చెదుల్ల వెంకటరమణారెడ్డి, అల్లినగరం గ్రామానికి చెందిన గోల్కొండ బ్రదర్స్ అబ్దుల్ సుభాన్ ,చాంద్ బాషా, సత్తార్ ,నాయబ్ రసూల్, రహమతుల్లా ,మజీద్, తదితరుల తోపాటు అల్లినగరం పంచాయతీలోని వైసీపీ నేతలు కార్యకర్తలు కొమరోలు మండల వైసీపీ నేతలు, కార్యకర్తలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## పోలేరమ్మకు ఘనంగా పూజలు





**దొనకొండ ఆగస్టు 10 పెన్ పవర్**

మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో శ్రీ ఆనంద ఆశ్రమంలో శ్రావణ బహుళ పాడ్యమి ఆదివారం పురస్కరించుకుని ఆనంద ఆశ్రమం ఉత్తరద్వారం ప్రక్కన వేంచేసి యునా శ్రీ ఆశ్రమ పోలేరమ్మకి ఉదయం 6 గంటల నుండి అభిషేకాలు ప్రత్యేక అలంకరణలు అష్టోత్తర శతనామావళి పూజలు కుంకుమ పూజలు నిర్వహించి చద్ది మహా నైవేద్యాలు సమర్పించి హారతులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆశ్రమ అర్చకులు మని బాబు శర్మ శ్రీ భైరవానంద స్వామి భక్తులు పాల్గొన్నారు.

## పొలిశెట్టి వారి వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే అన్నా



**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ ఆగస్టు 10**

మార్కాపురం మండలం చింతకుంట్ల గ్రామంలో పొలిశెట్టి తిరుపతయ్య,అనంత లక్ష్మి కుమారుడు వివాహ వేడుక ఘనంగా జరిగింది. గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు నూతన వధూవరులు అయిన నరేష్ బాబు,అనురాధ ను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# 13 న క్విట్ కార్పొరేట్ - ట్రాక్టర్లు, మోటార్ సైకిల్స్ తో ప్రదర్శన
## సంయుక్త కిసాన్ మోర్చా వెల్లడి

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 10**

స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ కాంగ్రెస్ క్విట్ ఇండియా పిలుపు స్ఫూర్తితో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ లకు కట్టపెట్టే మోడీ విధానాలను దృష్టిలో ఉంచుకొని ఆగస్టు 13వ తేదీ ఒంగోలు మినీ స్టేడియం నుండి అద్దంకి బస్టాండ్ వరకు ట్రాక్టర్లు, మోటార్ సైకిల్స్ క్విట్ కార్పొరేట్ నినాదంతో ప్రదర్శన నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ లు సంయుక్తంగా ఇచ్చిన పిలుపుమేరకు ప్రకాశం జిల్లాలో శక్తివంతంగా అమలు చేస్తామని ఎస్కేఎం ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గురించి చర్చించడానికి ఆదివారం ఎల్బీజీ భవన్ లో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జి. జయంతి బాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో చిట్టి పాటి వెంకటేశ్వర్లు, (అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)కోడూరు హనుమంతరావు(ఎఐకెఎంఎస్) రైతు కూలీ సంఘం ఆంధ్ర ప్రదేశ్ జిల్లా కార్యదర్శి కె . లలిత




కుమారి కాంగ్రెస్ రైతు విభాగం నుండి కొండ్రుగుంట సుబ్బారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.వి.కొండారెడ్డి, కాంగ్రెస్ నాయకులు షేక్ సైదా, ఇరిగినేని వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.